5. ప్రభునాశ్ర యించు నట్టి - వారు యాకోబు దేవ = ప్రభుసన్నిధానము వెదకు - ప్రజలెల్ల రట్టివారే ॥భూ॥
6. ద్వారంబు లార యిఁక మీ తల లెల్లబైకెత్త వలెన్ = రారాజు కొరకుఁతలుపు - లారా మిమ్మెత్తుకొనుఁడి ॥భూ॥
7. ఇలలో మహా మహిమంబు - గలిగిన యీ రాజెవఁడు = బలశౌర్య ముల యెహోవ - బహుశూరుడౌ యెహోవ ॥భూ॥

- మల్లెల దావీదు

## 25 రక్షణకొరకు కృతజ్ఞత

రా - జంఝూటి తా - ఏక

పరలోకమున నుండు దేవ - నీ పదముల కొనరింతు సేవ = దురితంబులకు నేను - వెఱచి యున్నానని - కరుణించి నీ సుతుని - ధర కంపితివి గాదా = అరయఁగా నీ ప్రేమ యింతనఁ - దరము గాదో పరమ జనక - మరణ పర్యంతంబు నిను నే - మరువఁ జాలను - వరకృపా నిధి ॥పరలోక॥

1. యేసుక్రీస్తుని దయసేయ - కున్న - మోస మొందెద నెందుకన్న = దోసంబులకు నేను - దాసుండనై ప్రతి - వాసరంబును నీదు - భాసు రాజ్ఞలు విడిచి = వేసటలు గల నరకమునఁ బడ - ద్రోసిన నది న్యాయమౌ గద - నా సునాథా పేర్మిచేతను - నీ సుతుని నంపించినావు ॥పరలోక॥
2. ఎన్నరాని మహిమ నుండి - యేసు - నన్నుఁ బాలింప నేతెంచి = యెన్న శక్యము గాక - యున్న పాపము లన్ని - ఛిన్నాభిన్నము జేసి = నన్ను సమ్మతిపరప - నన్న యగు నా రక్షకుండు - తన్ను తానర్పించి వెండియు - నున్నతుండై లేచి యిప్పుడు - సన్నిధానం బొసఁగె నాకుఁ ॥బరలోక॥

- పురుషోత్తము చౌధరి

## 26 95-వ దావీదు కీర్తన

రా - శంకరాభరణము తా - ఆది

రండి యుత్సహించి పాడుదము - రక్షణ దుర్గము మన ప్రభువే॥

1. రండి కృతజ్ఞత స్తోత్రముతో - రారాజు సన్నిధి కేగుదము = సత్ప్రభు నామము కీర్తనలన్ - సంతోష గానము చేయుదము ॥రండి॥



2. మన ప్రభువే మహా దేవుండు - ఘన మాహాత్మ్యముగల రాజు = భూమ్య గాధపులోయలును - భూధర శిఖరము లాయనవే ॥రండి॥
3. సముద్రము సృష్టించె నాయనదే - సత్యుని హస్తమే భువిఁజేసెన్ = ఆయన దైవము పాలితుల - మాయన మేపెడి గొఱ్ఱెలము ॥రండి॥
4* ఆ ప్రభు సన్నిధి మోఁకరించి - ఆయన ముందర మ్రొక్కుదము = ఆయన మాటలు గైకొనిన - నయ్యవి మనకెంతో మేలగును ॥రండి॥
5. తండ్రి కుమార శుద్ధాత్మకును - దగు స్తుతి మహిమలు కల్గుఁగాక = ఆదిని నిప్పుడు నెల్లప్పుడు - నయినట్లు యుగముల నౌను ఆమేన్ ॥తండ్రి॥

- నమూయేలు పాక్యవాధము

## 27 దైవస్తుతి

రా - బిలహరి తా - త్రిపుట

కలుగునుగాక - దేవునికి మహిమ - కలుగునుగాక = కలుగు నున్నతమైన - ఘన స్థలములందున - నిలకు సమాధానం - నరుల కాయన దయ ॥ కలుగును॥

1. ప్రభువైన దేవా - పరమరాజా - సర్వపరిపాలా = పరిపూర్ణ శక్తిగల - పరమ జనక నిన్ను - మహిని స్తుతించుచు - మరి పొగడుచున్నాము ॥కలుగు॥
2. మహిమపర్చుచు - ఆరాధించు - చున్నాము నిన్ను = మహిమాతిశయమును - మదిఁ దలంచియు నీకు - మహిని మా స్తుతి కృత - జ్ఞత నిచ్చు చున్నాము ॥కలుగును॥
3* ఏక కుమారా - యేసు ప్రభువా - యెహోవా తనయా = లోక పాపము మోయు - ఏక దేవుని గొఱ్ఱె - పిల్ల మమ్మును కనిక - రించుము చల్లఁగ ॥గలుగును॥
4* లోకపాపములు - మోయుచుఁ బోవు - యేసు రక్షకా = వాసిగ జనకుని - కుడివైపునఁ గూర్చుండి - యేసూ మా ప్రార్థన నా - లించి కని కరించు ॥కలుగును॥
5. పరిశుద్ధుఁడవు - ప్రభుఁడవు నీవో - ప్రభువైన క్రీస్తూ = పరిశుద్ధాత్మతోఁ తండ్రి - యైన దేవునియందుఁబరిపూర్ణ మహిమతోఁ - బ్రబలుచున్నామ వామేన్ ॥కలుగును॥

- వీర్నుల మోషే